విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 04 మే 2024 8 పేజీలు

పేదలకు అండదండ ఎర్రజెండా

తెనాలిలో ఇండియా కూటమి అభ్యర్థుల ప్రచారం

విశాలాంధ్ర-తెనాలి : పేదలకు అండదండ ఎర్ర జెండా అని ఇండియా కూటమి బలపరచిన సీపీఐ ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ సీపీఐ(ఎంఎల్) అభ్యర్థి కామ్రేడ్ శావల గోపాల్ అన్నారు. శుక్రవారం తమకు ఓటేసి గెలిపించాలని తెనాలిలో వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మారీసుపేటలో సీపీఐ, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ (యంఎల్) పార్టీ కార్యకర్తలు వారికి సాదర స్వాగతం పలికారు. మారీస్‌పేట కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ కార్యాలయం కల్లూరి చంద్రమౌళి భవన్‌కు చేరుకున్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ మే13న లోక్‌సభ, రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగనున్నాయని, సీఎం జగన్ ప్రతి పక్షనేత చంద్రబాబు, జనసేన ప్రజలను నమ్మించడానికి ఒకరిని మించి మరొకరు ప్రజలకు వాగ్దానాలు చేస్తున్నారని వాటిని నమ్మవద్దని చెప్పారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ ఓట్లు అడుగుతుందన్నారు. బీజేపీ అవినీతి పాలనతో దేశ ఆర్థిక ప్రగతి దీనస్థితికి చేరిందని, రాజ్యాంగ వ్యవస్థ నాశనమైపోయిందని అన్నారు. ప్రజల సంపదైన ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందన్నారు. ఈ తరుణంలో ఇండియా కూటమి పార్టీలకు అధికారం అప్పగిస్తే తాము ఇచ్చే ఎన్నికల హామీలకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఆయన చెప్పారు. ప్రజాసంఘాల నాయకులు, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎం.కిరణ్ బాబు, జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు పాశం వెంకటేష్, సీపీఐ ఎయల్ నాయకులు లోకం భాస్కరరావు పాల్గొన్నారు.

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

7, 8, 9 తేదీల్లో హోం ఓటింగ్: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ విధులతో పాటు ఎన్నికల్లో ఇతర విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందితో పాటు హోం ఓటింగ్‌తో కలిపి మొత్తం 23 వేల మందికి పైగా ఓటర్లు బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న ఫెసిలిటేషన్ సెంటర్‌ను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఎన్నికల సాధారణ పరిశీలకులు మంజూ రాజ్‌పాల్, నరేందర్ సింగ్ బాలితో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిగతా 2లో ...

భానుడి భగ భగ... అల్లాడుతున్న జనం

విశాలాంధ్ర-మాచర్ల: భానుడి భగభగకు పల్నాడు ప్రాంతం అగ్నిగుండంలా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఎండ తీవ్రతకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పల్నాడు జిల్లా మాచర్ల, రెంటచింతల, దుర్గి, వెల్దుర్తి మండలాలలో నాపరాయి క్వారీలు విస్తరించి ఉండటంతో రాత్రుల సైతం వడగాలులు తగ్గటం లేదు. ఉదయం 10 గంటలనుంచే ఎండ తీవ్రత పెరగడంతో ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. మే నెల ప్రారంభంలోనే 47 డిగ్రీలకు చేరుకోవడంతో, రానున్న రోహిణి కార్తెలో ఎండ తీవ్రత ఏ స్థాయిలో ఉంటుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు.

అంజన్ మృతి రైతు లోకానికి తీరని లోటు 2 లో ...

పెన్షన్‌దారులకు తప్పని ఇబ్బందులు 3 లో ...

కోటేశ్వరరావు గెలుపు కోరుతూ మహిళదళం ప్రచారం 8 లో ...

రైతాంగ ఉద్యమాలకు బ్రాండ్ అతుల్‌కుమార్ 8 లో ...

మద్యం దుకాణాలు బంద్ చేసి డ్రైడే పాటించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: కృష్ణా జిల్లాలో పోలింగ్ తేదీ, కౌంటింగ్ తేదీలకు 48 గంటల ముందు నుంచి మద్యం దుకాణాలను బంద్ చేసి డ్రైడేగా పాటించాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం అధికారులతో సమావేశమైన ఆయన జిల్లాలో ఎన్నికలు శాంతియుతంగా సజావుగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 135 సి ప్రకారం , 20 ఆఫ్ ఏపీ ఎక్సైజ్ యాక్ట్ 1968 ప్రకారం జిల్లాలో పోలింగ్ రోజు అనగా మే 13వ తేదీకి 48 గంటలు ముందు అనగా మే 11వ తేది సాయంత్రం 6 గంటల నుండి మే 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలోని అన్ని మద్యం షాపులు, బార్లు, క్లబ్బులు,కల్లు అంగళ్ళు, హెటల్లు, మిగతా 2 లో ...

సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో గుంటూరు పార్లమెంట్ ఎన్నికలకు అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన ఈవీఎంలను పోలింగ్ బూత్‌లకు కేటాయింపు కోసం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో ఎన్నికల సంఘం ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టం ద్వారా రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోటీలో ఉన్న అభ్యర్థులతో మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్‌కు సంబంధించి వినియోగించే బ్యాలెట్ యూనిట్, మిగతా 2 లో ...

రానున్నది ఇండియా కూటమే: మతిన్

విశాలాంధ్ర-మచిలీపట్నం: స్థానిక ఆనందపేటలో సీపీఐ, సీపీఎం కాంగ్రెస్ పార్టీల కూటమి అభ్యర్థి అబ్దుల్ మతిన్ శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ తలకు మించిన వాగ్దానాలతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తుందని, రానున్న రోజుల్లో ప్రజలపై మోయలేని భారం పడుతుందని మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే వచ్చేది ఇండియా కూటమేనని ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రత్యేక హోదా వచ్చి రాష్ట్ర భవిష్యత్తుతోపాటు యువత భవిష్యత్తు కూడా చాలా అద్భుతంగా ఉంటుందని ఆయన తెలిపారు. క్రైస్తవ సోదరుల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. విద్యావంతులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగస్తులు తాజా రాజకీయ మార్పులను పరిశీలిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, మోదుమూడి అరుణకుమారి, ఓడుగు రత్నకుమారి, సీపీఎం నాయకులు బూర సుబ్రహ్మణ్యం, సిహెచ్ రాజేష్, కాంగ్రెస్ నాయకులు కోక ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోలేక హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న అర్హత ఉన్న 1,052 మంది ఓటర్లకు వారి ఇంటి వద్దనే ఈ నెల 7,8,9 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 5 గంటలలోపు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఓటు హక్కు ఉండి సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది ఈ నెల 2వతేదీ ఉదయం వరకు అత్యవసర సేవలకు చెందిన 706 మందికి, 6,191 మంది పీవోలు, ఏపీవోలు, ఓపీవోలకు 5,115 మంది సెక్టార్, బూత్ లెవెల్ అధికారులు, డ్రైవర్లకు, 231 మంది మైక్రో అబ్జర్వర్లకు, 1304 మంది పోలీస్ సిబ్బంది, 452 మంది ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఎక్స్‌సర్వీస్‌మెన్, ఇతర యూనిఫాం సర్వీసెస్‌లకు చెందిన వారు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న మరో 2,641 మంది అధికారులు, సిబ్బంది, జిల్లాకు చెందిన 150 మంది, ఇతర జిల్లాలకు చెందిన 625 మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అధికారులు, సిబ్బందికి హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ నెల 4, 6 తేదీల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు వారికి కేటాయించిన నియోజకవర్గంలో ఎన్నికల విధులపై శిక్షణ ఇస్తారని, శిక్షణ పొందే కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఎన్టీఆర్ జిల్లాతో పాటు సరిహద్దు జిల్లాల పీవోలు, ఏపీవోలు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

మద్యం దుకాణాలు బంద్ చేసి డ్రైడే పాటించాలి

రెస్టారెంట్ క్లబ్బులు, ఇతర మద్యం షాపులు మూసి ఉంచాలని, డ్రై డే పాటించాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు రోజు అనగా జూన్ 4వ తేదీకి 48 గంటలు ముందు ఓట్ల లెక్కింపు జరిగే ప్రదేశాల వద్ద వద్ద డ్రై డే గా పాటించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు, స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు ఈ ఉత్తర్వుల అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ

కంట్రోల్, వీవీప్యాట్ యూనిట్లను మొదటి ర్యాండమైజేషన్ ద్వారా, అదనంగా కావాల్సిన బ్యాలెట్ యూనిట్‌లను సప్లిమెంటరీ మొదటి ర్యాండమైజేషన్ ద్వారా జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు రాజకీయపార్టీల సమక్షంలో కేటాయించటం జరిగిందన్నారు. వీటిని రెండవ ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ బూత్ లకు కేటాయించటం జరుగుతుందని, పోలింగ్ బూత్ లకు కేటాయించిన ఈవీఎం యూనిట్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు ఇవ్వటం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2,347 మంది హోం ఓటింగ్ విధానం ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవటానికి సమ్మతి తెలిపారన్నారు. హోం ఓటింగ్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభించటం జరిగిందని, పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లను హోం ఓటింగ్ ప్రక్రియను పరిశీలించే అవకాశం ఉందన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఏఆర్వో బీమారావు, ఎక్స్పెండీచర్ నోడల్ అధికారి శివరామకృష్ణ, పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీలో ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

అతుల్ కుమార్ అంజన్ మృతి రైతు లోకానికి తీరని లోటు

విశాలాంధ్ర - చల్లపల్లి: ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మృతి రైతు లోకానికి తీరనిలోటని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ నివాళులర్పించారు. అంజన్ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందగా కృష్ణాజిల్లా చల్లపల్లి లోని చంద్ర రాజేశ్వరరావు వికాస్ కేంద్రంలో అతుల్ కుమార్ అంజన్ సంతాప సభ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ అతుల్ కుమార్ అంజన్ ఏఐఎస్ఎఫ్ లక్నో యూనివర్సిటీ చైర్మన్ గా, ఎస్ ఎఫ్ కు ఉత్తరప్రదేశ్ ప్రధాన కార్యదర్శి గా, ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడి గా, ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి గా, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులుగా అనేక దశాబ్దాలు భారత కమ్యూనిస్టు పార్టీ కి సేవలందించిన మహనీయుడని కొనియాడారు. క్రింద స్థాయి కార్యకర్తలతో కలిసి పోయే విలక్షణమైన లక్షణమున్నా మనిషన్నారు. రైతుకు గిట్టుబాటు ధర సాధించడం కోసం సాగిన ఉద్యమాలలో ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు. స్వామినా థన్ కమిషన్ కమిటీ సభ్యుడిగా పనిచేసారు. సిఫార్సును అమలుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వంపై అనేక ఉద్యమాలు సాగించారని గుర్తు చేశారు. రైతు బంధువుడు అతుల్ కుమార్ అంజన్ మృతి రైతు లోకానికి తీరని లోటు అన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, నియోజక వర్గ మహిళా సమాఖ్య కార్యదర్శి గుత్తికొండ జ్యోతి, రైతు సంఘం నాయకులు వేమూరి రత్నగిరి రావు, మాలేంపాటి కోటేశ్వరరావు, కొర్రపాటి ముఖర్జీ, కొల్లూరు శ్రీధర్, నక్క శ్రీనివాసరావు, సిద్దా బత్తుల బాలయ్య, చంద్ర సుబ్బారావు, మల్లు పెద్ది రాజా , ఆర్ఎంపి శేషు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ రాజ్యాధికారమే కూటమి ధ్యేయం: రాము

విశాలాంధ్ర -మచిలీపట్నం టౌన్: అందరికీ రాజ్యాధికార సాధనే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆశయం, లక్ష్యం, అని తెలగ, బలిజ, కాపు కులాల దక్షిణ భారతదేశ కన్వీనర్ దాసరి రాము అన్నారు. శుక్రవారం గాంధీనగర్ లోని జనసేన పార్టీ ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సంక్షేమమే కూటమి ఏకైక లక్ష్యమన్నారు. యువత, రైతులు, నిరుద్యోగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి, మహిళల, వృద్ధుల, ఉద్యోగుల, చేనేత, మత్స్యకారుల సంక్షేమం, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, కర్షక, కార్మిక సంక్షేమానికి, వృద్ధుల వికలాంగుల సంక్షేమం, భద్రతకు, వారి బంగారు భవితకు కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించి సుపరిపాలన అందించే పాలకులను రాష్ట్రానికి అందించాలని రాము అన్నారు. పేదరికాన్ని అజ్ఞానాన్ని అడ్డు పెట్టుకొని పవిత్రమైన ఓటును కొనాలని సిద్ధపడే నాయకులు మీ ముందు ప్రత్యక్షమవుతారని అన్నారు. వారి మోసపూరిత మాటలు నమ్మ వద్దని హితవు పలికారు. జనసేన పార్టీ బందరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకృష్ణ, వంపుగడవల చౌదరి, బీజేపీ బందరు నియోజకవర్గ కన్వీనర్, న్యాయవాది సోడిశెట్టి బాలాజీ రావు, జనసేన నాయకులు మాదివాడ రాము, యానాది మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా విజయబాబు పాల్గొన్నారు.

టిక్కెట్ లేని ప్రయాణికుల నుంచి అత్యధికంగా రూ.7.96 కోట్ల ఆదాయం

టిక్కెట్ తనిఖీ చేస్తున్న టీటీఈ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత నెలలో(ఏప్రిల్) టిక్కెట్‌లేని ప్రయాణికుల నుంచి అత్యధికంగా రూ.7.96 కోట్ల ఆదాయం గడించి అత్యున్నత స్థానంలో నిలిచింది. ఈ ఏడాది మార్చిలో 7.36 కోట్లు అత్యధికంగా ఉండేది దానిని అధిగమించి ఏప్రిల్‌లో రూ.7.96 కోట్లు సాధించి డివిజన్ చరిత్రలో మొదటిసారి కావటం విశేషం. గత నెలలో టికెట్ లేని ప్రయాణానికి సంబం ధించి 44,249 కేసులు నమోదు చేసి వారి నుండి రూ.4.25 కోట్ల జరిమానా విధించారు. అలాగే టిక్కెట్ ఉండి రిజర్వేషన్ కోచ్‌లలో ప్రయాణిస్తున్న 51,271 కేసులు నమోదు చేసి వారి నుండి రూ.2.79 కోట్ల జరిమానా వసూలు చేశారు. లాగేజీ బుక్ చేయకుండా వెళ్ళుతున్న ప్రయాణీకుల నుండి 548 కేసులు బుక్ చేసి వారి నుండి రూ. 1 లక్ష జరిమానా విధించారు. టికెట్ లేని ప్రయాణాన్ని అరికట్టడా నికి బోనాఫైడ్ ప్రయాణీకులను సులభ తరం చేయడానికి వాణిజ్య శాఖ అనేక టిక్కెట్ చెకింగ్ డ్రైవ్‌లు, తనిఖీలు నిర్వహిస్తున్నారు. టిక్కెట్ చెకింగ్ సిబ్బంది అద్భుతంగా పనిచేసినందుకు డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రాంబాబు వావిలపల్లిని అభినందించారు.

టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో ఆర్థిక భరోసా

విశాలాంధ్ర-గన్నవరం: గన్నవరం నియోజకవర్గం జనసేన, బీజేపీ బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గెలుపును కాంక్షిస్తూ, బాపులపాడు మండలం, పెరికీడులో గ్రామ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి మాట్లాడుతూ మోసకార సంక్షేమం అమలు చేస్తూ అన్ని ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై తీవ్రమైన భారం మోపిన ఘనత వైసీపీకే దక్కుతుందని అన్నారు. ఈ పరిస్థితిలో నిరుపేదలు, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు పెరిగిన ధరల భారం నుండి ఉపశమనం కలిగే విధంగా రూపకల్పన చేశారని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలు అందుతాయని భరోసానిచ్చారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి యార్లగడ్డ వెంకట్రావును, గాజుగ్లాసు గుర్తుకు ఓటువేసి బందరు పార్లమెంటు కూటమి అభ్యర్థి బాలశౌరిని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేగిరెడ్డి పాపారావు, మూల్పూరి సాయి కళ్యాణి, రాజులపాటి శ్రీనివాసరావు, బేతాళ ప్రమీలారాణి, వడ్లమూడి లక్ష్మి, ఆర్నేపల్లి సుబ్బారావు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెడనలో అట్టహాసంగా రోడ్ షో

విశాలాంధ్ర-పెడన : తెలుగుదేశం,జనసేన, బిజెపి పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో జరిగిన రోడ్ షో అట్టహాసంగా సాగింది. ఎంపీ, మచిలీపట్నం పార్లమెంట్ జనసేన పార్టీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి, పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు తో కలిసి రోడ్ షో నిర్వహించారు. బ్రహ్మపురంలోని అభయాంజనేయ స్వామి ఆలయం నుండి ఆరంభమైన ఈ రోడ్ షో దాదాపు వీరభద్ర స్వామి గుడి, రామలక్ష్మి వీవర్స్ కాలనీ మీదుగా, దక్షిణ తెలుగు పాలెం,కి చేరుకోగానే పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి భారీ గజమాలతో పూల వర్షంతో కృష్ణ ప్రసాద్కు బాలశౌరికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. బాలశౌరి మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని పొరపాటున వైసిపికి ఓటు వేస్తే ప్రజల భూములు ఆస్తులు జగన్ సొంతమై పోతాయని అన్నారు. కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Declaration about criminal antecedents of candidates set up by the party

Name of Political Party: Reforms Party of India
Name of Election : General Election to Legislative Assembly'2024
Name of the State/ UT : Andhrapradesh

1	2	3	4		5	
Sl. No	Name of Candidate	Name of Constituency	Pending Criminal Cases		Details about cases of conviction for criminal offences	
			Name of Court, Case No. & Status of the case(s)	Section of Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	Adapaka Suribabu	15-Cheepurupalli 17-Nellamarla	**PDJ, Vizianagaram (Excise court) CC1355/2020 Trail**	**IPC 324, 323. Allegation is harm to child with Nail cutter**	Nil	Nil

Sd/- President
Reforms Party of India
1-10-50, Baptist Peta, Eluru, Andhrapradesh, 534001

చెట్ల నీడ నాశ్రయిస్తున్నపేదలు

విశాలాంధ్ర-కూచిపూడి: ఎండలు తీవ్రమవడంతో పలువురు చెట్ల నీడను ఆశ్రయిస్తూ వేసవి కాలాన్ని గడుపుతున్నారు. వారం రోజులుగా ఎండకు తోడు అప్రకటిత విద్యుత్ కోత కొనసాగుతుండటంతో ఎండ ఫ్యానులు ఏసీలు ఆగిపోయి జనాలు మధ్యాహ్నం పూట చెట్ల నీడలో గాలి పోసుకుంటున్నారు. మూగజీవాలు సైతం నీడలో విస్తమిస్తున్నాయి. దీనిలో భాగంగానే శుక్రవారం ఇదే పరిస్థితి సంభవించింది. ఉదయం 6:30 గంటలకు 29 డిగ్రీలతో ప్రారంభమైన ఉష్ణోగ్రతలు మధ్యాహ్నం రెండు గంటలకు 40 డిగ్రీలకు పైగా చేరింది. విపరీతమైన వేడిగాలులు ఉండటంతో కూల్ డ్రింక్ షాపులకు, ఉచిత మంచినీరు మజ్జిగ పంపిణీలకు డిమాండ్ పెరిగింది. మండలంలోని 21 గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

టీడీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - గుడివాడ : 16వ వార్డులో టీడీపీ కార్యాలయాన్ని ఆ పార్టీ నాయకుడు అంగడాల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ విజయాన్ని ఎవరు అపలేరన్నారు. ముఖ్యంగా బీసీలు, టిడిపికి కంచుకోటగా నిలబడి గుడివాడ అభ్యర్థి వెనిగండ్ల రాము, జనసేన పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరిలకు సైకిల్, గాజు గ్లాసు గుర్తు లపై ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ మహిళాధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు ముళ్ళపూడి రమేష్, వార్డు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు ఏ శక్తి అపలేదు: యలవర్తి

విశాలాంధ్ర - గుడివాడ : టీడీపీ విజయం ప్రజలు ఎపుడో నిర్ణయించారని, దానిని ఏ శక్తి అపలేదని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక 4, 13 వర్డ్‌లో కుటమి అభ్యర్థులు వెనిగండ్ల రాము, వల్లభనేని బాలశౌరిల గుర్తులైనా సైకిల్, గ్లాస్ గుర్తుకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ యలవర్తి ప్రచారం నిర్వహించారు. కుటమి నాయకులు కనకంబరం, మేరుగు మోజెస్, బలసాని భవానిశంకర్, సిరిపురపు తులసిరాణి, కొడాలి వేణు, కొడాలి బాలు, కొడాలి అనిల్, వాసు, చింత రాధాకృష్ణ, సత్యవతి, రాజు, మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాద్, జి.కళ్యాణి, కనకదుర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సహాయ మాత స్వర్ణోత్సవాలు

విశాలాంధ్ర-మైలవరం: స్థానిక శాంతినగర్‌లో గల ఆర్ సీ యం దేవాలయం కళావేదిక ప్రాంగణంలో శుక్రవారం అతిథి గురువుగా విచ్చేసిన రెవరెండ్ ఫాథర్ బి జాన్ పీటర్‌తో స్వస్థత దివ్యబలి పూజాకార్యక్రమం నిర్వహించారు.

టీడీపీలోకి వైసీపీ నాయకుల చేరికలు

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల పరిటాల గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు భారీగా తంగిరాల సౌమ్య సమక్షంలో టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ కొత్తగా చేరిన వారంతా పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో గుత్తారత్నం, గుర్రం రామకృష్ణ, వేమకిషోర్, నన్నపనేని సీతారామరాజు, నన్నపనేని బాబు, బెజ్జం నాగరాణి,టౌన్ పార్టీ అధ్యక్షుడు వేమా వెంకట్రావు, గుత్త ఓంకార్, గూడవల్లి గణేష్, తాడపనేని లక్ష్మణరావు, అల్లడి కోటేశ్వరరావు, శేషం కనక రత్నం, నగరికంటి ఏసోబు, కొందూరు శరత్,బాబు,జనసేన పార్టీ నాయకులు నాయిని సతీష్, తోట ఓంకార్, కొట్టారు దేవేంద్ర,నంబూరు దుర్గారావు, బత్రి వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎండలో వినూత్న ప్రచారం

విశాలాంధ్ర-పెదపారుపూడి: టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల పామర్రు నియోజకవర్గ అభ్యర్థి వర్ల కుమార్ రాజా ఎన్నికల ప్రచారంలో భాగంగా వినూత్నమైన రీతిలో, భగభగ మండుతున్న ఎండ వేడిలో, బుల్లెట్ నడుపుతూ ఓటర్లను అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మండలంలోని జువ్వనపూడి,ఈదుల మద్దాల, పెదపారుపూడి, గురువిందగుంట, మహేశ్వర పురం, దూలవానిగూడెం, భూషణగుళ్ళ గ్రామాలలో శుక్రవారం విస్తృత ప్రచారం జరిగింది. రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన జగన్ ప్రభుత్వాన్ని కొద్ది రోజులలో ఇంటికి సాగనంపాలని ఓటర్లకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, ఆ పార్టీ సీనియర్ నాయకుడు సురపనేని వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పేదలపక్షపాతి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని వారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత ఆయనదని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం వేల్పూరు, ముళ్ళపూడి ఐనంపూడి హనుమంతపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పాటు ప్రతీ గ్రామంలో పేదలకు గృహ నిర్మాణాలు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా కైలే అనిల్ కుమార్‌ని, మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖర్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మేజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-గన్నవరం: దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు వింత సంజీవరెడ్డి ఆరోపించారు రాష్ట్రంలో బాహిబాహిగా తలపడుతున్న ప్రధాన పార్టీలు రెండు ఆచరణలో బీజేపీకి కొమ్ముకాస్తున్నాయని మళ్లీ మళ్లీ జనం మోసపోకూడదని ఇండియా కూటమి గన్నవరం సీపీఎం అభ్యర్థి కళ్ళం వెంక్కటేశ్వరవును జిల్లాలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడాలి

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలో జగన్నాధపురం, నరసింహారావు పాలెం, పొన్నవరం, జమ్మవరం, బోడవాడ, గోకరాజుపల్లి, నందలూరు గ్రామాల్లో తంగిరాల సౌమ్య విస్తృత ప్రచారం శుక్రవారం నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ ఐదేళ్ల అరాచకం, అవినీతి పాలన, రాష్ట్ర భవిష్యత్-చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం, ఆయా వర్గాల సంక్షేమానికి టీడీపీ కూటమి ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ఆమె ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. ఆయా ప్రాంతాల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తీసుకోవాల్సిన చర్యలపై తంగిరాల సౌమ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-గంపలగూడెం: గంపలగూడెం మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తాటికొండ. వాసుదేవ గురునాధరావు(వాసు), శుక్రవారం తన అనుచరుగణంతో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు కొత్తగుండ్ల నరసింహారావు ఆధ్వర్యంలో వారిని విజయవాడ పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి కేసినేని. శ్రీనివాస్ (నాని) కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తగుండ్ల. వంశీకృష్ణ, యనమద్ది. నాగమల్లేశ్వరరావు, అల్లు. కృష్ణారెడ్డి, పెద్దగమల్ల .హరికృష్ణ, సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాది గోగిరెడ్డి. కృష్ణారెడ్డి ,నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ సువారపు . విశ్వనాథ్ ,పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

పెడసనగల్లులో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం పెడసనగల్లు గ్రామంలో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది. రెండు కుటుంబాలకు చెందిన నాలుగు నిట్టాళ్ళపశువులపాక, ఒంటి నిట్టాడి పాక దగ్ధమైనాయని మంటలను అదుపు చేసిన మొవ్వ అగ్నిమాపకకేంద్రం ఇంచార్జ్ అధికారి, డ్రైవర్ కే శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలోని శిరిపురపు మీనా కుమారికి చెందిన నాలుగు నిట్టాదుల పశువుల పాక, కోడె శేషుకుచెందిన ఒంటి నిట్టాడి పాక పూర్తిగా దగ్ధమయ్యాయి. మూడు లక్షల రూపాయలు నష్టం జరిగిందని బాధితులు వెల్లడించారు.

తిరుపతమ్మను దర్శించుకున్న ఏసీపీ దంపతులు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని విజయవాడ కమిషనరేట్ పరిధిలోని నందిగామ డివిజన్ ఏసీపీ డాక్టర్ రవి కిరణ్ కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. వారికి ఆలయ అధికారులు మంగళ వాయిద్యములతో ఘనంగా స్వాగతం పలికి అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎస్ఐ రాంబాబు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్‌దారులకు తప్పని ఇబ్బందులు

విశాలాంధ్ర- నందిగామ: సామాజిక పెన్షన్ దారులను ఇబ్బందులకు గురి చేయడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని పలువురు దివ్యాంగులు, వృద్ధులు వాపోతున్నారు. ఒకటో తేదీ మే డే సందర్భంగా బ్యాంకు లు సెలవు దినం కావడంతో బ్యాంకుల వద్ద పెన్షన్‌దారులతో కిక్కిరిసి పోయాయి. పలు గ్రామాల్లో బ్యాంకుల సౌకర్యం లేకపోవడంతో ఐదు, పది కిలోమీటర్ల దూరం నుండి వచ్చిన వృద్ధులు దివ్యాంగులు, వితంతువులు పెన్షన్ కోసం బ్యాంకు ల వద్ద పడికాపులు కాస్తూ మండుటెండలో అల్లాడిపోతున్నారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తూ ప్రజలను ఇబ్బందులు పాలు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిగ్నల్ సరిగ్గా లేకపోవడం సర్వర్లు పనిచేయకపోవడంతో గంటల తరబడి ఆరుబయట వడగాల్పుల్లో పడిగాపులు కాస్తున్నారు. వృద్ధులతో వచ్చిన పలువురు యువత ప్రభుత్వం పనితీరుపై బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme court in WP (Civil) No.536 of 2011 (public interest foundation &Ors. Vs Union of India &Anr.)

Name and address of Candidate : **LAKSHMINARAYANA KANNA**

Name of Political party: **TELUGU DESAM PARTY**

Name of Election: **A.P. ASSEMBLY ELECTION**

Name of the Constituency: **98- SATTENAPALLI, ASSEMBLY CONSTITUENCY**

I, **LAKSHMINARAYANA KANNA** a candidate for the abovementioned election, declare for public information the following details about my Criminal antecedents:

(A) Pending Criminal cases

Sl.No.	Name of the court	Case No and dated	Status of case(s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1	NOT APPLICABLE	Cr.No.161/2023, Dt. 17/04/2023	UNDER INVESTIGATION; CHARGE SHEET NOT FILED	U/S 294, 34, 352 IPC, 3(1) (r) 3(1) (s) SC.ST.POA ACT U/S 143, 342, 186, 188, 353, 341 r/w 149 IPC & Sec. 32 of Indian Police Act, 1860. Allegad GALATA NEAR AMBEDKAR STATUE, GUNTUR.
2	NOT APPLICABLE	Cr. No. 276/2014	Not Applicable	U/S 188 IPC
3	A.P HIGH COURT	CRLRC/587/2023, A.P HIGH COURT, AMARAVATHI	APPEAL PENDING	PROTECTION OF WOMEN FROM DOMESTIC VIOLENCE CASE. REVISION AGAINST APPEAL ORDER IN CRLA NO. 34 OF 22 IN DVC NO. 113 OF 2018
4	A.P HIGH COURT	CRLRC/646/ 2023, A.P HIGH COURT, AMARAVATHI	APPEAL PENDING	PROTECTION OF WOMEN FROM DOMESTIC VIOLENCE CASE. REVISION AGAINST APPEAL ORDER IN CRLA NO. 41 OF 22 IN DVC NO. 113 OF 2018

(B) Details about cases of conviction for criminal offences: **NOT APPLICABLE**

Sl.No.	Name of court & date(S) of order(S)	Description of offence(S) & punishment imposed	Maximum punishment imposed
1	Nil	Nil	Nil

Format C-1

(For Candidate to publish in news Papers, TV)

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **BODE RAMACHANDRA S/o MUNEPPA aged 41 years, Resident of H. No.6-108/2, KK PALYAM, PUNGANUR, CHITTOOR DISTRICT-517247, ANDHRA PRADESH .**

Name of political party : **BHARATHA CHAITANYA YUVAJANA PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH STATE LEGISLATIVE ASSEMBLY.**

Name of Constituency : **087-MANGALAGIRI ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH.**

I, **BODE RAMACHANDRA,** a candidate for the above mentioned election, declare for public information the following about my criminal antecedents:

(A) Pending Criminal Cases

S.NO.	Name of court	Case No. and dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Additional Junior Civil Judge, Punganur.	Crime No.57 of 2024 Chowdepalli P.S., Dated: 26.03.2024	Case is under investigation.	section 188, 341, 285, 336, 290 r/w 34 IPC
2	Criminal Petition. No. 837 of 2024 pending before the Hon'ble High Court of A.P., High Court Stayed.	Punganur P.S Crime No. 76 of 2024 Dated: 06.02.2024	Case is under investigation.	Under section 171-E, 171-F IPC, 34(a)r/w 34(1)(i) AP Excise New Amendment Act 2020
3	Criminal Petition. No. 836 of 2024 pending before the Hon'ble High Court of A.P.,	Ramasamudram P.S. Crime No. 35 of 2024 Dated: 07.02.2024	Case is under investigation.	Under section 171- E IPC
4	Criminal Petition. No. 835 of 2024 pending before the Hon'ble High Court of A.P.,	Punganur P.S. Crime No. 75 of 2024 Dated: 06.02.2024	Case is under investigation.	Section 171- E, 171- F IPC, 34(a) r/w 34(1)(i) AP Excise New Amendment Act 2020
5	The case was charged on 30.03.2024 but not taken on file. Charge Sheet on 30.03.2024	Somala PS Crime No. 217 of 2023 Dated: 13.12.2023	Case is under investigation.	Section 504, 505(2), 153a r/w 34 IPC
6	The case was charged on 29.03.2024 but not taken on file. Charge Sheet on 29.03.2024	Somala P.S. Crime No. 218 of 2023 Dated: 14.12.2023	Case is under investigation.	Section 353, r/w 34 IPC
7	Not Applicable.	Punganur P.S Crime No. 20 of 2024 Dated: 12.01.2024	Case is under investigation.	section 143, 353,506 r/w 149 IPC
8	Not Applicable.	Somala P.S.Crime No. 22 of 2024 Date: 25.01.2024	Case is under investigation.	section 153a,109,506 r/w 34 IPC
9	Not Applicable.	Kallur P.S. Crime No. 1 of 2020 Dated: 06.01.2020	Case is under investigation.	Section 102, 34(a) Of AP Excise Act
10	CRLMP.No.747of 2023 stay pending before the Hon'ble High Court of A.P.	Punganur P.S. Crime No. 193 of 2022 in CC.No. 572 of 2022 Dated: 17.06.2022	Case is under investigation.	Section 353 r/w 34 IPC
11	Not Applicable.	Punganur P.S. Crime No.506 of 2023 Dated: 15.12.2023	Case is under investigation. Respondent was Bound over	Section 151 Cr.PC
12	False C.No C3/34/DCRB/CTR/SC ST/2023 Dt 11.12.2003	Punganur P.S.Crime No. 285 of 2023. Dated: 13.08.2023	Case is under investigation.	Section 342,506,r/w 34 IPC, 3(1) (r), 3(1) (s), 3(2)(va) SC ST POA ACT
13	PT Honble Court AJCJ Thirupathi vide 102/2024	Gajulamandyam P.S Crime No. 116 of 2023 Dated: 28.07.2023	Case is under investigation.	Section 188, 341IPC
14	PT.	Kallur P.S.Crime No.89 of 2023 Dated:28.07.2023	Case is under investigation.	Section 143, 341,188 r/w 34 IPC
15	The case was charged on 15.09.2023 but not taken on file.	Somala P.S. Charge Sheet on 15.09.2023 Crime No. 90 of 2023 Dated: 16.05.2023	Case is under investigation.	Section 143,341,506r/w 149 IPC
16	PT	Punganur P.S. Crime No. 169 of 2023 Dated: 13.05.2023	Case is under investigation.	Section 448,352, 323, 506, 427 r/w 34 IPC, 3(1) (r), 3(1) (s), 3(2)(va) SC ST POA ACT
17	High Court Stay	Punganur P.S. Crime No. 400 of 2022 Dated : 04.12.2022	Case is under investigation.	Section 341,143 r/w 34 IPC
18	High Court Stay	Punganur P.S. Crime No. 399 of 2022 Dated: 04.12.2022	Case is under investigation.	Section 353, 336,290 r/w 34 IPC
19	MC No 151/2022 Dt 27.12.2002	Punganur P.S.Crime No. 398 of 2022 Dated: 04.12.2022	Case is under investigation.	Section 151 CRPC
20	CRLMP.No. 9194 of 2022 stay pending before the Hon'ble High Court of A.P.	Madanapalle I town P.S. Crime No. 370 of 2020 in CC.No. 670 of 2022 Dated: 08.08.2022	Case is under investigation.	Under section 4 of Unlawful activities (Prevention) Act, 1967
21	CRLMP.No. 9179 of 2022 stay pending before the Hon'ble High Court of A.P.	Madanapalle II town P.S. Crime No. 360 of 2020 in CC.No. 674 of 2022 Dated: 08.08.2022	Case is under investigation.	Section 4 of Unlawful Activities (prevention) Act 1967
22	High court Stay	Punganur P.S. Crime No. 397 of 2022 Dated: 04.12.2022	Case is under investigation.	Section 353,109 r/w 34 IPC
23	Not Applicable.	Kallur P.S. Crime No. 1 of 2020 Dated: 06.01.2020	Case is under investigation.	Section 102, 34(a) Of AP Excise Act
24	CRLMP.No. 235 of 2020 stay pending before the Hon'ble High Court of A.P	Sodum P.S. Crime No. 1 of 2020 Dated: 06.01.2020	Case is under investigation.	Section 34(a) Of AP Excise Act, 41,102, CrPC r/w 34IPC
25	CRLMP.No. 234 of 2020 stay pending before the Hon'ble High Court of A.P. Charge Sheet Pending on on 30.10.2022.	Somala P.S. Crime No. 2 of 2020 Dated: 06.01.2020	Case is under investigation.	Section 102, 34(a) Of AP Excise Act
26	CRLMP.No. 276 of 2020 stay pending before the Hon'ble High Court of A.P. Charge Sheet on 27.01.2021	Chowdepalli P.S. Crime No. 2 of 2020 Dated: 06.01.2020	Case is under investigation.	Section 102, 34(a) Of AP Excise Act
27	CRLMP.No. 259 of 2020 stay pending before the Hon'ble High Court of A.P.	Punganur P.S. Crime No. 8 of 2020 Dated: 06.01.2020	Case is under investigation.	section 41,102, 34(a) Of AP Excise Act
28	Savli Court , Gujarat	Savli Court , Gujarat Registration No: 1861/2018 Dated 26 11 2018	Case is under investigation.	138 NI ACT, 1881,

(B) Details above the cases of conviction for criminal offences

S.NO.	Name of court	Case No. & Date	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description offences(s)
1	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable

*In the case of election to council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- BODE RAMACHANDRA

087-MANGALAGIRI ASSEMBLY CONSTITUENCY

అంకితభావంతో పని చేసే వారిని గెలిపించండి

- సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షో

విశాలాంధ్ర- విజయవాడ: ప్రజల కోసం అంకిత భావంతో పని చేసే వారికి ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు అజీజ్ పాషా అన్నారు. ఇండియా కూటమి బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం విజయవాడ ఒన్‌టౌన్ ప్రాంతంలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజీజ్ పాషా మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో పార్టీలు మారి వచ్చిన వారికి అవకాశం ఇవ్వకూడదన్నారు. ప్రజల కోసం పని చేసే వారికి అవకాశం ఇవ్వాలన్నారు. కనీసం ఐదేళ్లు ఒకే పార్టీలో ఉన్నవారే ఓట్లు అడగాలనే నిబంధన పెడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

విజయవాడ మాజీ మేయర్ మల్లికాబేగం మాట్లాడుతూ తాను ఏ పార్టీలో లేనని, ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. పశ్చిమ నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉన్న జి.కోటేశ్వరరావుకు ప్రజలు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ మల్లికా బేగం మేయర్‌గా ఉన్నప్పుడు తాను కార్పొరేటర్‌గా ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ఆమె సహకారం అందించే వారని చెప్పారు. తన విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షోలో పాల్గొన్న సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, మాజీ మేయర్ మల్లికాబేగంకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గంలోని 22 డివిజన్‌లను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. విజయవాడ పార్లమెంట్ నియోజవర్గానికి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న వల్లూరు భార్గవ్‌ను 'హస్తం' గుర్తుపై, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి సీపీఐ తరుపున పోటీ చేస్తున్న తనకు 'కంకి-కొడవలి' గుర్తుపై ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్త దోనేపూడి శంకర్, సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, వ్యవసాయకార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరావు, విజయవాడ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, అప్పురబోతు రాము, కొట్టు రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్ షో వించిపేట నైజాం గేటు వద్ద ప్రారంభమై గాంధీబొమ్మ సెంటర్ మీదుగా పంజా సెంటర్ వరకు సాగింది.

శుక్రవారం ఉదయం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో 40, 41 డివిజన్‌లలో జరిగింది. భవానీపురం బ్యాంక్ సెంటర్, గాంధీబొమ్మ రోడ్డు, కోళ్ల ఫారం వీధి, ఆకుల రాజేశ్వరరావు వీధి, మంగళగిరి పరాంకుశదాసు వీధి, స్వాతీథియేటర్ పరిసర ప్రాంతంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కార్యదర్శి టి.పూర్ణయ్య, నాయకులు పి,రవి, ఎస్‌కే.నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగని వలసలతో అధికారపార్టీలో గుబులు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో అధికార వైసీపీ పార్టీ నుంచి నేతల వలసలు గత కొద్దిరోజులుగా నిరాటంకంగా సాగుతున్నాయి. ఇటీవల జిల్లా వాణిజ్యవిభాగం నేత అనుమోలు శివబాజి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. అతనితోపాటు పలువురు నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారని 'విశాలాంధ్ర'లో వార్త ప్రచురితమయ్యింది. దీన్ని నిజం చేస్తూ నాటి నుంచి పెద్దసంఖ్యలో వైసీపీ నేతలు పార్టీని వీడి, టీడీపీలో చేరుతున్నారు. ఇప్పటికే విస్సన్నపేట మండలపరిషత్తు 1వ స్థానం సభ్యురాలు బొంతు విజయలక్ష్మి, ఆమె భర్త శివ మరికొందరు అనుచరులతో టీడీపీ కండువాలు కప్పుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వైసీపీ సానుభూతిపరునిగా ఉంటున్న బీజేపీ మండలపార్టీ మాజీ అధ్యక్షుడు మాచిన అరవింద్, మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు రెడ్డి వెంకట శ్రీనివాసరావుకు అనుచరునిగా ఉన్న ఆయన సోదరుడు రెడ్డి నాగేశ్వరరావు, తెల్లదేవరపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు రాయల వేణు, మరోనేత పరిమి వెంకటేశ్వరరావు, కలగర గ్రామానికి చెందిన పలువురు నేతలు వైసీపీ నుంచి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మరికొద్దిరోజుల్లో వైసీపీకి చెందిన పెద్దసంఖ్యలో నేతలు తమ పార్టీలో చేరబోతున్నట్లు టీడీపీ నేతలు చేస్తున్న ప్రచారం అధికారపార్టీలో గుబులు రేపుతోంది.

మతతత్వ పార్టీ బీజేపీ, మిత్రపక్షాలను ఓడించండి

విశాలాంధ్ర-గన్నవరం: దేశ భవిష్యత్తుకు, దేశ వినాశనానికి మధ్య జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దావుటపల్లి, తేలప్రోలు తదితర గ్రామాలలో సిపిఐ, కాంగ్రెస్ ,ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన ఇండియా వేదిక గన్నవరం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు మచిలీపట్నం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గొల్ల కృష్ణ వామపక్షాల కార్యకర్తలతో కలిసి ఓట్లు అభ్యర్థించారు ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 2014లో అధికారంలోకి రావడానికి బిజెపి ప్రజలకు అనేక రకాలుగా హామీల వర్షం కురిపించిందని అధికారం చేపట్టిన తర్వాత వాటిని విస్మరించిందని విమర్శించారు. ఎన్నికలు తరుముకొస్తున్న నేపథ్యంలో రామ భజన చేస్తూ అయోధ్య రామమందిరం ప్రారంభించారు ఈ విధమైన మాయాజాలంతో అదికారంలోకి రావాలనే ప్రయత్నం చేస్తున్న బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్ర విభజన జరిగి 10 సంవత్సరాలు పూర్తయిన నేటికి విభజన హామీలు అమలు కాలేదు గత టిడిపి కాలంలో ప్రత్యేక హెూదా ఏమైనా మంత్రదండమా అని ప్యాకేజీ ముద్దని 4 సంవత్సరాల పాటు బిజెపి తో ముద్దులాడి 5 వ సంవత్సరంలో చీ చీ నీ ముద్దు బాగోలేదని మాకు ప్రత్యేక హెూదా నే కావాలని విడాకులు తీసుకున్నారు అని అన్నారు. ఇలాంటి దగాకోరులను నమ్మి రాష్ట్రాన్ని విస్మరించవద్దని రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న సిపిఎం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి వి లక్ష్మణస్వామి, మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండలో అఖిల భారత యువజన సమక్య ఏఐవై ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని శివయ్య స్తూపం వద్ద ఏఐవైఎఫ్ అరుణ పతకాన్ని ఆవిష్కరించి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు దండిపోయిన వెంకట అజయ్ కుమార్ మాట్లాడుతూ "అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) 1959 మే 3న బొంబాయి నగరంలో ఆవిర్భవించి పురిట్లోనే ఈ దేశంలో 18 సంవత్సరాల యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించడంలో కీలక పాత్ర పోషించింద న్నారు. గతంలో వినుకొండలో ఉన్నటు వంటి ప్రభుత్వాసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా చేయటంలో ఏఐవైఎఫ్ ప్రథమ పాత్ర పోషించిందని, అలాగే పేద ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. దేశం కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టినటువంటి సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవుల స్ఫూర్తితో చేగువేరా ఆశయాలతో పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు బి. దీపిక, పి. అభిషేక్, ఎం.ఆకాశ్, బి.మహేష్, ఎనోష్, ఎస్. కె మస్తాన్, కె మల్లిఖార్జున, పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెరికల ప్రసాద్ మృతికి సంతాపం

విశాలాంధ్ర-పొన్నూరు: రాడ్ బెండింగ్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు పెరికల ప్రసాద్ అకాల మరణం కార్మికులకు తీరని లోటని ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు అన్నారు. పొన్నూరులో 22వ వార్డులో ప్రసాద్ ఇంటివద్ద జరిగిన సంతాప సభలో రామారావు మాట్లాడుతూ రాడ్ బెడింగ్ మేస్త్రిగా పని చేస్తున్న కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసేవారన్నారు. రాడ్ బెడింగ్ వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు మిక్కిలి జాన్ అద్యక్షత వహించగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ ప్రసాద్ యూనియన్‌కు చేసిన సేవలను కొనియాడారు. మొదట పెరికల ప్రసాద్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పెరికల ప్రసాదుకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు సంతానమని తెలిపారు. మృతి చెందిన ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమములో యూనియన్ నాయకులు సురేష్, శరత్ బాబు, అన్నవరపు విజయకుమాక్, రామయ్య, కన్న, మరియదాసు, పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు గుమ్మ రోశయ్య, నాయకులు గుంపుల విజయేంద్ర రావు, చిన్నామేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు ఎంపీ అభ్యర్థి 'జంగాల'ను గెలిపించండి

విశాలాంధ్ర-గుంటూరు : ఇండియా కూటమి బలపరిచిన గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర బృందం శుక్రవారం గుంటూరు నెహ్రూనగర్ వద్ద గల మోతిలాల్ నగర్ ప్రాంతంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, మోతిలాల్ నగర్ కాలనీవాసులు త్రినాద్, లక్ష్మి, కోటేశ్వరమ్మ, హుస్సేన్ బి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి ప్రచారం

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం వెంకటపాలెం గ్రామం వెంకటేశ్వర స్వామి టెంపుల్ నుంచి శుక్రవారం ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంచాల సుశీల్ రాజా తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మందడం నుంచి రాయపూడి వరకు రైతు దీక్షా శిబిరాలను కలుపు కుంటూ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివ శంకరరావు, ఎం.కోటేశ్వరరావు, గాంధీ, దేవుని దయ, సత్యానందం, శంకర్, కొల్లా బాబు, భాస్కర్ రావు, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

జాతీయ రైతు నేత అతుల్ కుమార్ అంజన్‌కు ఘన నివాళులు

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: స్వామినాథన్ కమిటీలో ప్రధాన భూమికను నిర్వహించి జాతీయ రైతు నేతగా భారతదేశ రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి రైతు సమస్యల పరిష్కారంలో అనేక పోరాటాలు నిర్వహించిన యోధుడు అమరజీవి అతుల్ కుమార్ అంజన్‌కు ఘనంగా నివాళులర్పిస్తున్నట్టు సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం చిలకలూరిపేట సీపీఐ ఏరియా కమిటీ సమావేశంలో వారికి వారి కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ దశ నుండి జాతీయ ఉద్యమ రైతు నేతగా ఎదిగిన అతుల్ కుమార్ అంజన్ అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శిగా అనేక సంవత్సరాలు ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహించి నరేంద్ర మోడీ తీసుకొచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని పోరాడి విజయం సాధించిన నేత అంజన్ అన్నారు. ఆయన మరణం రైతు సంఘానికి రైతు లోకానికి తీరని లోటని వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, చిలకలూరిపేట ఏరియా ఇన్‌ఛార్జ్ కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, జిల్లా రైతు సంఘం అధ్య క్షుడు తాళ్లూరి టి.బాబురావు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామా రావు, సీహెచ్ ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు అశోక్ సురభి, షేక్ సుభాని, చౌటుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ వితరణ

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక శ్రీమతి గంగినేని కళ్యాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐబీఏ చదువుతున్న విద్యార్థి ఎన్ ఆదిత్య కు ఎలక్ట్రికల్ సైకిలను జస్ట్ ఇవాంజికల్ సర్వీస్ వినుకొండ వారు ఆర్థిక సహకారంతో అందజేయడం జరిగింది. ఈ ట్రై సైకిల్‌ను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాసరావు, అధ్యాపకేతర సిబ్బంది సమక్షంలో అందజేశారు. జస్ట్ ఇవాంజికల్ సర్వీస్ వారికి కళాశాల ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు ధన్యవాదాలు నమస్కారాలు తెలిపారు.

కామ్రేడ్ కాసుల మహాలక్షువమ్మ మృతి

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గిలో కామ్రేడ్ కాసుల మహాలక్షువమ్మ (89) వృద్ధాప్యంతో గురువారం సాయంత్రం మృతి చెందారు. మృతి సమాచారం అందుకున్న పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు, మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, మండల కార్యదర్శి కాలా శివయ్య, వేమిరెడ్డి లచ్చిరెడ్డి, షేక్ హుస్సేన్, సుభాని శుక్రవారం మహాలక్షువమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతదేహం వద్ద పలువురు సీపీఐ నాయకులతో కలిసి నివాళులర్పించారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases:

Name and address of candidate : **MEKALA SUBBA RAO,** S/o. Lakshmi Narayana, D.No.4-186 Koppuravuru Village, Peda kakaani Mandal, Guntur District.-522508.

Name of political party : **INDEPENDENT**

Name of Election: **A.P. Assembly Election**

Name of Constituency:**98-Sattenapalli Assembly Constituency**

I, **MEKALA SUBBA RAO,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

SL. No	Name of Court	Case No. and Dated	status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1)	VI Addl. Civil Judge (Junior Division). Gnt.	C.C. No: 3971/ 2019	For Trail	U/s.420, 465, 468, 471, 201 R/W 34 IPC

(B) Details about cases of Conviction for criminal offences: Not Applicable

SL. No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1)	Nil	Nil	Nil

Sd/- MEKALA SUBBA RAO

98-Sattenapalli Legislative Assembly of Andhra Pradesh State

ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు

- గుంటూరు డీటీసీ షేక్.కరీం

విశాలాంధ్ర-గుంటూరువైద్యం: సాధారణ ఎన్నికల ప్రక్రియలలో భాగంగా గుంటూరు ఆర్టీఏ ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని నల్లచెరువు, పొన్నూరు రోడ్డు, బుడంపాడు ఫ్లైఓవర్ వద్ద రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. సుమారు 135 కార్లు, 22 క్యారేజీ బస్సులు, 18 గూడ్స్ వాహనాలను తనిఖీ చేసి కొన్ని వాహనాలను సీజ్ చేశారు.

ముస్లీం నాయకుల ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-తాడికొండ : తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పి.చంద్రశేఖర్, తాడికొండ నియోజక వర్గ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమారుని గెలిపించాలని కోరుతూ ముస్లిం నాయకులు శుక్రవారం పొన్నెకల్లు గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షేక్ గని, షేక్ రిజ్వాన జిలాని, షేక్ బాషా, బర్కత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థి బాబురావు ప్రచారం

విశాలాంధ్ర-తాడికొండ : బహుజన సమాజ్ వాది పార్టీ తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి శృంగారపాటి బాబురావు శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన తాడికొండ, నిడుముక్కల, లాం, పొన్నెకల్లు, రావెల, తుళ్లూరు, పెద్దపరిమి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. బీఎస్పీ మేనిఫెస్టో గురించి వివరించారు. ఓట్లు మావి- సీట్లు మావే అంటూ నినాదాలు చేశారు. రాష్ట్రంలో రెండు ఆధిపత్య కులాల పార్టీలను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటరీ అభ్యర్థి తెనాలి ప్రకాష్, పార్టీ నాయకులు తెనాలి మనోహర్, వంశి, రామ్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KADIYALA ESTHERU RANI** (Old Name), W/o. (Late) **Thubati Vara Prasad**, Resident of Krishna Ganga Spinning Mill, Thimmapuram Village, Edlapadu Mandal, Palnadu District - 522233, Andhra Pradesh. I have changed my name as **KADIYALA ESTHER RANI** (New Name) W/o.(Late) **Thubati Vara Prasad**. Hereafter my name is known as **KADIYALA ESTHER RANI** (New Name) W/o.(Late) **Thubati Vara Prasad**.

8న తాడేపల్లిలో బహిరంగ సభ

సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి రాక

విశాలాంధ్ర-మంగళగిరి: ఈనెల 8వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు తాడేపల్లిలో ఎన్నికల సందర్భంగా బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లుగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మంగళగిరి సీపీఎం కార్యాలయంలో సీపీఎం నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం ఈమని అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ ఆ సభలో సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభలో రాష్ట్ర సీపీఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో బిజెపి దాని మిత్రులను ఓడించాలని పిలుపునిచ్చారు. సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి

పాశం రామారావు మాట్లాడుతూ సీపీఎం అభ్యర్థి జొన్న శివశంకర రావు విజయానికి కార్య కర్తలు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాడేపల్లి జరిగే బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సీపీఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు, సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చేంగాయ్య, సీపీఎం సీనియర్ నాయకులు జేవీ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

వివాదాలకు దూరంగా ఉండాలి : సీఐ

విశాలాంధ్ర-దుర్గి: గొడవలకు దూరంగా ఉండాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కారంపూడి సర్కిల్ సీఐ.బి.చిన మల్లయ్య హెచ్చరించారు. మండల పరిధిలోని ఆత్మకూరు లూథరన్ చర్చి ఆవరణలో శుక్రవారం ఎస్సీ కాలనీవాసులతో ఎన్నికల దృష్ట్యా ముందస్తుగా సమావేశం నిర్వహించారు. ఒక్కరూ గొడవ చేస్తే ఊరంతా పాకుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో బాధితులు శుక్రవారం గ్రామంలోకి వెళ్ళు తుండటంతో పోలీసులు ఇరువర్గాలతో సమావేశం నిర్వహించారు. ఆయన వెంట ఎస్సై కోటయ్య, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఉన్నాయి.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

Name and address of candidate: **Jangala Ajay Kumar**

Name of political party: **Communist Party of India**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **General Election- 2024**

*Name of Constituency: **13- Guntur Parliamentary Constituency**

1. Jangala Ajay Kumar (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	Name of the District	Name of the PS	Cr.No.& Sec of Law	Present Status of the case
1	Guntur District	Lalapet PS	Cr.No.193/2016 U/s 143, 341 r/w 34 IPC	Withdrawn
2		Old Guntur PS	Cr.No.383/2012 U/S 143, 283, 427 r/w 149 IPC	ACQ
3		Nagarampalem PS	Cr.No.184/2016 U/s 188, 143, 341 r/w 34 IPC	UN
4		Nagarampalem PS	Cr.No.252/2018 U/s 188, 143, 341, 353 r/w 149 IPC	UI
5		Nagarampalem PS	Cr.No.105/2021 U/s 188, 143, 341 r/w 34 IPC	UI
6		Arundelpet PS	Cr.No.222/2007 U/s 309 IPC	AD
7		Arundelpet PS	Cr.No.108/2009 U/s 188, 283 IPC	ACQ
8		Arundelpet PS	Cr.No.474/2018 U/s 188, 143, 341 IPC	ACQ
9		Arundelpet PS	Cr.No.703/2020 U/s 188, 269, 270, 283 IPC and Scc.3 E.D Act, 51 D.M Act	U1
10		Arundelpet PS	Cr.No.407/2023 U/Sec 188, 341, 143, 147 r/w 149 IPC	U1
11		Mangalagiri Rural PS	Cr.No.467/2023 U/s 188, 143, 336, 341, 504 r/w 149 IPC	U1
12		Thulluru PS	Cr.No.209/2015 U/s 143, 341, 506 IPC	ACQ
13		Thulluru PS	Cr.No.103/2012 U/s188, 143 341 r/w 149 IPC	U1
14		Thulluru PS	Cr.No.56/2023 U/s 143, 427, 120 r/w 511 IPC and Sec.3 of PDPP Act	U1

The above furnished data belongs to the territorial jurisdiction of Guntur District only.

Jangala Ajay Kumar

13- Guntur Parliamentary Constituency

కన్నా సమక్షంలో గోపాలరావు చేరిక

విశాలాంధ్ర-సత్తెనపల్లి: ముప్పాలమండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన ముఖ్య వైసీపీ నాయకులు శిరిగిరి గోపాలరావు ఆయన మిత్ర బృందం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరిని నియోజకవర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాళ్లూరు మోహన్‌బాబు, నరసరావుపేట, అనన్య హాస్పిటల్ అధినేత డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌలు రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-దుర్గి : అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. ఘటనకు సంబంధించి ఎస్సై కోటయ్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గోసుల నరసింహారావు(42) తన సొంత పొలంతో పాటు మరికొంత పొలం కౌలుకు తీసుకుని మిర్చి పంట సాగు చేశాడని, మిర్చి దిగుబడి రాక రూ.15 లక్షలు నష్టం వచ్చిందని, అప్పు తీర్చలేమని మనస్థాపం చెంది గురువారం అర్ధరాత్రి సమయంలో పురుగుల మందు తాగి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఆయన తెలి పారు. మృతునికి భార్య నారాయణమ్మ, ఒక అమ్మాయి, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. నరసింహారావు మృతదేహాన్ని జనసేన జిల్లా కార్యదర్శి పులిహరి, మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు శుక్రవారం నివాళులర్పించారు.

వైసీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-దుర్గి: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం వైసీపీ తోనే సాధ్యమని నర్సరావుపేట పార్లమెంటు వైసీపీ అభ్యర్థి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృషా రెడ్డితో కలిసి గ్రామంలో పర్యటించారు. తొలుత పార్టీ నాయకులు తోటకూర నాగేశ్వరరావు, పసుపులేటి వెంకట్రామయ్య, గొంది నాసరయ్య ఆధ్వర్యంలో అనిల్ కుమార్ యాదవ్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఘన స్వాగతం పలికారు.

డాక్టర్ అరవింద్ బాబు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణ పరిధిలోని రావిపాడులో జరిగిన అభివృద్ధి అంతా గత తెలుగు దేశం ప్రభుత్వం హయాంలోనే జరిగిందని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. రావిపాడు గ్రామంలో శుక్రవారం ఎంపీ శ్రీకృష్ణదేవరాయలతో కలిసి డాక్టర్ అరవింద్ బాబు ఎన్నికల ప్రచార ంలో పాల్గొన్నారు. జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ జిలాని ఆధ్వర్యంలో గ్రామంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. టీడీపీ, జనసేన నాయకులు గ్రామానికి వచ్చిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, అరవింద్ బాబులను ట్రాక్టర్ పై ఊరేగింపు చేశారు. ఘన స్వాగతం పలికారు.

అవినీతి రహిత పాలన చేసి చూపిస్తా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజలందరూ మెచ్చే విధంగా ప్రతి పైసా ప్రజాధనానికి జవాబుదారీగా ఉంటూ అవినీతి రహిత, పారదర్శక పాలనంటే ఏమిటో చేసి చూపిస్తానని, ప్రజలు వాస్తవాలను గుర్తించి తమ ఓటును 'విజిల్' గుర్తుపై వేసి గెలిపించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ టి.సేవ కుమార్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన తన మద్దతుదారులు స్థానికులతో కలిసి శ్రీనివాసరావుతోట, సంపత్ నగర్, నల్లచెరువు ప్రాంతాలలో పర్యటించారు. ప్రచారంలో స్థానికులతో పాటు రమణబాబు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సీనియర్ నాయకుడు బొల్లా రెడ్డి మృతి

విశాలాంధ్ర - ఫిరంగిపురం : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు వజ్రాల బొల్లా రెడ్డి (90) మృతి పార్టీకి తీరని ఆ పార్టీ మండల అధ్యక్షుడు విశ్వనాథుని హరిబాబు తదితర నాయకులు విచారం వ్యక్తం చేశారు. బొల్లా మృతి సమాచారం తెలుసుకున్న బీజేపీ నాయకులు హరిబాబు తోపాటు నాయకులూ రావూరి నారాయణ రావు, గొర్రెపాటి చంద్ర శేఖర్, దుగ్గింపూడి వీరా రెడ్డి తదితర నాయకులు 113 తాళ్లూరు గ్రామానికి చేరుకొని బొల్లా రెడ్డి మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులకు వారి ప్రగాడ సంతాపాన్ని తెలిపారు.

రైతాంగ ఉద్యమాలకు బ్రాండ్ 'అతుల్ కుమార్ అంజన్'

- గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల

విశాలాంధ్ర-గుంటూరు : రైతాంగ ఉద్యమాలకు అతుల్ కుమార్ అంజన్ ఒక బ్రాండ్ అని గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. గుంటూరు మల్లయ్య లింగంభవన్‌లోని వీఎన్‌కే హాలులో శుక్రవారం రాత్రి సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అతుల్ కుమార్ అంజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ యుక్త వయస్సు నుంచి జీవిత చరమాంకం వరకు కమ్యూనిస్టు ఉద్యమం కోసం పరితపించిన వ్యక్తి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ అని అన్నారు. విద్యార్థి నాయకుడిగా అఖిల భారత స్థాయి నాయకుడిగా అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. శాస్త్రీయమైన పరిశీలనతో రైతాంగ సమస్యలకు పరిష్కారాన్ని చూపడంలో ఆయన దిట్ట అని, స్వామినాథన్ కమిటీలో సభ్యుడిగా, కీలకమైన భాగస్వామిగా వ్యవహరించారని అన్నారు. అతుల్ కుమార్‌ది మరణం కాదని, అమరత్వం అని అన్నారు. భూమిపై ఎర్రజెండా ఉన్నంత వరకు రైతాంగ ఉద్యమాల ద్వారా ఆయన బతికే ఉంటాడని అన్నారు. ఆయన చూపిన బాటలో ముందుకు సాగుతామని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, సీపీఐ నాయకులు మేడా హనుమంతరావు, ఆకిటి అరుణ్‌కుమార్, బందెల నాసర్ జీ, షేక్ వలి, జంగాల చైతన్య, ముప్పాళ్ల శివశంకరరావు, రావుల అంజిబాబు, మంగా శ్రీనివాస్, బందారు యశ్వంత్, కంజుల విఠల్ రెడ్డి, షేక్ అమీర్ వలి తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో 'జంగాల' ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తెనాలి : ఇండియా కూటమి(కాంగ్రెస్, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీలు) బలపరిచిన తనకు కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాలఅజయ్ కుమార్ తెనాలి పట్టణంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్ బాబు, ఏఐటీయూసీ తెనాలి కార్యదర్శి గురుబ్రహ్మం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్, సీపీఐ లిబరేషన్ ఎమ్మెల్యే అభ్యర్థి శవాల గోపయ్య, కాంగ్రెస్ పార్టీ తెనాలి ఇన్‌చార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు, తెనాలి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు శశి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధార రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు తూర్పులో 73 శాతం హోం ఓటింగ్ : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 73 శాతం హోం ఓటింగ్ ని శుక్రవారం పూర్తి చేయడం జరిగిందని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం చౌత్రా సెంటర్‌లో జరుగుతున్న హోం ఓటింగ్‌ని తూర్పు నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థుల ఎలక్షన్ ఏజంట్ల సమక్షంలో కమిషనర్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ హోం ఓటింగ్‌కి అమలు చేస్తున్న మార్గదర్శకాల మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 97 మందిని అర్హులుగా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. హోం ఓటింగ్ నిర్వహణకు సీనియర్ గెజిటెడ్ అధికారులతో 5 బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. శుక్రవారం ప్రారంభమైన హోం ఓటింగ్ లో 97 మంది ఓటర్లకు గాను 71 మంది ఓట్లు పోల్ చేసి 73 శాతం పోలింగ్ జరిగిందన్నారు. శనివారం హోం ఓటింగ్ లో మిగిలిన వారి ఓట్లు పోల్ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: పేదల సమస్యల కోసం నిరంతర పనిచేసే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులోని భగత్ సింగ్ నగర్, శ్రామిక నగర్, సుందరయ్య నగర్, శ్రీ లక్ష్మీ నరసింహ సమికాలనీ, పాత మంగళగిరి ప్రాంతాల్లో మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న సిపిఐ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి జంగాల అజయ్ కుమార్, సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు, విజయాన్ని కాంక్షిస్తూ రోడ్‌షో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం, ఇళ్ల పట్టాల కోసం, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పనిచేసింది కమ్యూనిస్టు పార్టీలు లేనని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించుకొని పార్లమెంటుకు, శాసనసభకు పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్న శివశంకర్ మంగళగిరి నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, జాలాది జాన్ బాబు, జి పట్టాభి, కే నరసింహారావు, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగేయ, సీపీఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ నాయకులు ఎం చలపతిరావు, కే ఏడు కొండలు, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు. రోడ్ షో కార్యక్రమంలో శీన్నార్, ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపించారు.

అతుల్ కుమార్ అంజన్ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర- విజయవాడ: అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు అతుల్ కుమార్ అంజన్ మరణం కమ్యూనిస్టు పార్టీకి, రైతులకు తీరని లోటని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు అజీజ్ పాషా అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో అతుల్ కుమార్ అంజన్ సంతాప సభ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ అధ్యక్షత జరిగింది. విజయవాడ దాసరి భవన్‌లో శుక్రవారం జరిగిన ఈ సభలో అజీజ్ పాషా మాట్లాడుతూ దేశానికి, కమ్యూనిస్టు పార్టీకి అతుల్ కుమార్ విలువైన సంపద అన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, అక్కినేని వనజ, రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, సామాజిక విశ్లేషకులు టి.లక్ష్మీనారాయణ, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవానీ, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తదితరులు అతుల్ కుమార్ అంజన్‌కు నివాళులర్పిస్తూ ప్రసంగించారు. అతుల్ కుమార్ అంజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు పి.చంద్రనాయక్, కోశాధికారి ఆర్.పిచ్చయ్య కమ్యూనిస్టు యోధుల త్యాగాలు, రైతుల సమస్యలను వివరిస్తూ అభ్యుదయ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, విశాలాంధ్ర విజ్ఞాన సమితి డిప్యూటీ జనరల్ మేనేజర్ టి.మనోహరనాయుడు, సీపీఐ సీనియర్ నాయకులు వై.చెంచయ్య, చంద్రరావు, నార్ల వెంకటేశ్వర రావు, సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి టి.తాతయ్య, ప్రొఫెసర్ నరసింహా రావు, ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి అప్సర్, రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు మల్నీడి యల్ల మందరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, రైతు నాయకులు సుబ్బారావు, సాంబిరెడ్డి, కొండేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోటేశ్వరరావు గెలుపు కోరుతూ మహిళా దళం ప్రచారం

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్, సీపీఎం పార్టీలు బలపర్చిన సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య దళం శుక్రవారం వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవాని నేతృత్వంలో నగర నాయకులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గాంబ, తమ్మిన దుర్గ, డి. సీతారావమ్మ, డి.రమణమ్మ, మూలీ ఇందిర, ఎన్. భాగ్య లక్ష్మి,చింతాద పార్వతి, అంజిమాని నాగమణి, కొట్టు విజయలక్ష్మి, పి.తవుడమ్మ, వెలగాని రాణి, అనసూయ, రాజ్యలక్ష్మి, సావిత్రి, భువన సుందరి తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి పత్రాలు పంచుతూ జి.కోటేశ్వర రావుకు కంకి-కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

విస్తృతంగా యాగంటి మల్లికార్జునరావు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-మాచర్ల: పేదల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం లాంటివని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 53,54 బూతుల్లో ఆయన పర్యటించారు. మల్లికార్జున రావు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు ముఖ్య మంత్రి కావాలన్నారు. స్వేచ్ఛ లేని ప్రస్తుత పాలన పై ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. రాష్ట్రానికి విజన్ ఉన్న నాయకుడిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేసుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన వార్డువాసులకు వివరించారు. ఎన్నికలు దగ్గర పడ్డాయని మాచర్ల అసెంబ్లీ అభ్యర్థి బ్రహ్మారెడ్డి, పార్లమెంటు అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు గెలుపుకు అందరు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గాజుల చిన్న వీరాంజనేయులు, విద్యా ధరణి మురళి, దుబ్బాకుల ప్రసాద్, తిక్క కొండలు, బొట్టు కోటేశ్వరరావు, గుత్తికొండ సత్యనారాయణ రెడ్డి,కోమటి వీరేశ్వరరావు పాల్గొన్నారు.